ప్రజల మాట ప్రగతి బాట

ఎల్లారెడ్డి నియోజకవర్గం


ప్రచారంలో భాగంగా నృత్యం చేస్తున్న గిరిజనులు


మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

- జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందే ఉన్నది
- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి ఆదుకున్నాం
- తండాల రూపురేఖలను మార్చేశాం..
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- సదాశివనగర్ మండలంలో విస్తృతంగా ప్రచారం

సదాశివనగర్, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉమ్మడి యాచారంను ఐదు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. పోడు భూములకు పట్టాలను అందజేసి గిరిజనులను ఆదుకున్న ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. మండలంలోని యాచారం, లక్ష్మీనాయక్ తండా, వజ్జపల్లి తండా, ఉత్తునూర్, భూంపల్లి, దగ్గి, తిమ్మోజివాడి, తుక్కోజివాడి, పద్మాజివాడి, మల్లుపేట్ గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యాచారం గ్రామ గిరిజన మహిళలు ఆయనకు మంగళహారతులుతో స్వాగతం పలుకుతూ పూలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తండాలను జీపీలుగా ఏర్పాటు చేయడంతో వాటి రూపురేఖలు పూర్తిగా మారాయని తెలిపారు. తండాల్లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. తండాలను అన్ని విధాలా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. అందుబాటులో ఉండకుండా, ఎన్నికల సమయంలో వచ్చి డబ్బులు పంచుతున్న నాయకులకు ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని డ్రామాలు ఆడినా.. ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన నాయకుడు శ్రీనివాస్ నాయక్, మర్కంటి బుచ్చన్న, ఎంపీపీ అనసూయా రమేశ్, జడ్పీటీసీ నర్సింహులు, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మొయినుద్దీన్, నాయకులు గాదారి అశోక్‌రెడ్డి, అల్తాఫ్, శంకర్ నాయక్, సురేందర్ నాయక్, మంగ్యా నాయక్, పరమేశ్ గుప్తా, దోడ్ల నరేందర్ రావు, పబ్బ సంజీవ్, కార్తీక్ గౌడ్, తీగల నాగాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామారావు, రమేశ్ రావు, చాకలి రాజయ్య, పోన్న శంకర్, పోన్న పెద్ద నర్సయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సురేందర్ ప్రచారానికి హాజరైన అశేష ప్రజానీకం


ఎమ్మెల్యేకు తిలకం దిద్దుతున్న మహిళలు

# బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం

గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం


తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లిలో..


గాంధారిలో..


నాగిరెడ్డిపేట మండలం తాండూర్ లో..

ఎల్లారెడ్డి/ తాడ్వాయి/ గాంధారి, నవంబర్ 23: ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో నాయకులు గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని తెలిపారు. ప్రచారంలో స్థానిక సర్పంచ్ సంగమేశ్, బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, దుర్గేశ్, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలంలోని చిట్యాల, బ్రాహ్మణపల్లి, చందాపూర్, దేమికలాన్, బ్రహ్మాజివాడి, సంగోజివాడి, కరడ్‌పల్లి, నందివాడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, రాజయ్య, వెంకట్‌రెడ్డి, హైమద్, బాలయ్య, రమేశ్‌రావు, బాపూరావు, వెంకట్‌రాంరెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏమరుపాటులో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే.. తెలంగాణ మరో కర్ణాటక రాష్ట్రంలా మారడం ఖాయమని మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, నీలకంఠం అప్ప, నాయకుడు ప్యాలాల రాములు అన్నారు. పట్టణంలోని 1,2వ వార్డుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నునుగొండ శ్రీనివాస్, సుభాష్ అప్ప, గాదె తిరుపతి, అల్లం శ్రీను, సంగని పోచయ్య, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డి పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గాంధారితోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే చేపట్టే నూతన పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధా బలరాం, గాంధారి సర్పంచ్ సంజీవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డిరాజు, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తఫా, నాయకులు మమ్మాయి భాస్కర్, కమ్మరి స్వామి, దొల్లు సాయిలు, చాకలి శ్రీను, ప్రవీణ్‌కుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.